





ధనిష్ఠ 3,4 పా॥
శతభిషం 1,2,3,4 పా॥
పూ.భా 1,2,3 పా॥

# కుంభరాశి

ఆదాయం : 14
వ్యయం : 14
రాజ్యపూజ్యం : 06
అవమానం : 01

(మీ పేరులోని మొదటి అక్షరం "గు,గే,గో, సా,సీ,సు,సే,సో,దా" అను అక్షరములలో ఒకటి అయినచో మీది కుంభరాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ రాశివార్కి ఈ సంవత్సరం మంచి ప్రోత్సాహకరంగా ఉండును. వ్యాపార, వ్యవహారాలు అనుకూల వాతావరణం ఏర్పడును. ధనాదాయం బాగుండును. ఉద్యోగ అవకాశాలు ప్రాప్తించును. జీవితంలో నూతన మార్పులు ఏర్పడును. ఈ సంవత్సరంలో పుణ్యక్షేత్ర సందర్శన, దైవారాధన అధికం. సంతాన లేమి దంపతుల సంతానం కోరిక నెరవేరును. మాటపడుట, అకారణంగా అవమానపడుట లాంటి సంఘటనలు ఏర్పడున. జీర్ణ సంబంధమైన సమస్యలు కొద్దిగా ఏర్పడును. ఉన్నతాధికారుల వలన సమస్యలు. దూరప్రాంత జీవనం ఆశించువారి కోరికలు నెరవేరున. ఈ సంవత్సరం ప్రారంభంలో ఉద్యోగాలలో ఉన్నతి ఏర్పడును. బంధువుల సఖ్యత. నూతన గృహం ఆశించు వారి కోరిక రూపం దాల్చును. రావలసిన ధనము చేతికి వచ్చును. నూతనవాహన కోరిక నెరవేరును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. స్థిరాస్థి ప్రాప్తి. కోర్టు వివాదాలు అనుకూల తీర్పు.

**మార్చి 2010 :** ఈ మాసంలో కొద్దిపాటి మానసిక అశాంతి. మనోవేదన ఏర్పడును. పెద్ద వయసువార్కి కొద్దిపాటి అనారోగ్యాలు. బంధువులతోసఖ్యత లోపించి ఒక వివాదం ఏర్పడును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. ఉద్యోగ, వ్యాపారాదులలో మంచి ప్రోత్సాహం. నూతన కార్యములు కొద్దిగా సమస్యలను కలిగించును. ధనాదాయంలో వృద్ధి

**ఏప్రియల్ 2010 :** ఈ మాసంలో పెద్ద వయస్సువార్కి, చిన్న పిల్లలకు ఛాతి సంబంధమైన రుగ్మతలు. ఉద్యోగ, వ్యాపారాదులలో సమస్యలు తగ్గుముఖం పట్టును. జీర్ణ సంబంధమైన సమస్యలు. ఆకస్మిక వివాదం లేదా వాహన ప్రమాద సూచన. ధన వ్యయం అధికం. ధనాదాయంలో పరిస్థితి సామాన్యం.

**మే 2010 :** గృహంలో సంతోష కార్యములు, నూతన ఆలోచనలు, క్రొత్త మార్పులు, వ్యాపార, వ్యవహార విజయాలు, నూతన కార్యములు విజయం పొందును. సంతానం వలన కొద్దిపాటి సమస్యలు. జీవన విధానంలో మంచి మార్పులు. పాపరహిత కార్యములు. మోక్షమార్గ అన్వేషణ. ఆత్మజ్ఞానం పెరుగుట. ధనాదాయం బాగుండున. విద్యార్ధులకు విజయం.

**జూన్ 2010 :** సంతాన లేమి దంపతుల సంతానం కోరిక నెరవేరును. సంతానం వలన సంతోషం, లాభం. నూతన గృహ సంబంధమైన వ్యవహారాలలో ఆటంకములు. వైవాహిక జీవనంలో కొద్దిపాటి సమస్యలు. దూర ప్రాంత చలనం లేదా దూర ప్రాంత జీవనం కోరిక కార్యరూపం దాల్చును. దూర ప్రాంత లాభం, సందర్శన. ప్రేమ కార్యములు అపజయం. జీవిత భాగస్వామికి అనారోగ్య సూచన.

**జులై 2010 :** ఈ మాసంలో అవమానం లేదా మాట పడుట, వివాదం ఏర్పడు సూచన. ఉన్నతాధికారుల వలన సమస్యలు. శత్రుత్వాలు. వాహ ప్రమాద సూచన. ధనాదాయం సామాన్యం. నూతన స్థలాల సందర్శన జీర్ణసంబందమైన సమస్యలు. నూతన విజ్ఞానం. విద్యార్ధులకు మంచి లాభం. ఉద్యోగ వ్యపారాదులలో సామాన్య పరిస్థితి.

**ఆగస్టు 2010 :** ఈ మాసంలో వ్యక్తిగత జీవనంలో మానసిక అశాంతి. వ్యాపార, వ్యవహారాలులలో సమస్యలు, నష్టం. ధనవ్యయం. ఆశించిన ధనం చేతికి రాదు. ప్రతీపనిలో విఘ్నములు. వివాదాలు, ధనాదాయం సామాన్యం. గృహంలో అశాంతి, జీర్ణ సంబంధమైన సమస్యలు.

**సెప్టెంబర్ 2010 :** ఈ మాసంలో సమస్యలు కొనసాగినప్పటికి పెద్ద నష్టములు ఏర్పడవు. సమస్యలు క్రమేపి తొలగును. దూర ప్రాంత చలనం లేదా దూర ప్రాంత జీవనం ఆశించువారి కోరిక నెరవేరును. నూతన మార్పులు, నూతన ఆలోచనలు, నూతన కార్యములు విజయం పొందును. ఆకస్మిక వివాదం లేదా వాహన ప్రమాద సూచన. ధనదాయంలో వృద్ధి. జీర్ణ సంబంధమైన సమస్యలు.

**అక్టోబర్ 2010 :** ఈ మాసం అత్యంత సంతోషాన్ని, ఆనందాన్ని, సమస్త లాభములను కలిగించును, కాని ఒకసిర గౌరవహాని జరుగు సూచన. తంత్రీవర్గం వారికి అంత మంచిది కాదు. ధనాదాయంలో మంచి వృద్ధి. ఉద్యోగ వ్యాపారాదులలో మంచి ప్రోత్సాహం. దూరప్రాంత లాభములు. విదేశీ ఉద్యోగం కోరిక నెరవేరును.

**నవంబర్ 2010 :** వైవాహిక జీవనంలో సంతోషం. వ్యాపార, వ్యవహారాలు అనుకూలం. అనారోగ్య సమస్యలు తగ్గు ముఖం పట్టును. దూర ప్రాంత చలనం, దర్శనం. ధనాదాయం బాగుండును. అవివామితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. బంధువుల కలయిక.

**డిసెంబర్ 2010 :** ఈ మాసంలో అతి చక్కటి లాభములు ప్రాప్తించును. ఉద్యోగ వ్యాపారాదులలో మంచి ప్రోత్సాహం. ధనాదాయంలో మంచి వృద్ధి. అనారోగ్య సమస్యలు తొలగును. పట్టుదలలు లాభం చేకూర్చును. నూతన ఆలోచనలు కార్యరూపం దాల్చును. పితృవర్గంవారి వలన లాభములు.

**జనవరి 2011 :** ఈ మాసం అత్యంత ప్రోత్సాహకరంగా ఉండును. ప్రతి విషయంలోను లాభములు ప్రాప్తించును. ధనాదాయంలో మంచి వృద్ధి ఆశించిన ప్రతీ కార్యం విజయం పొందును. పట్టుదలతో వ్యవహరించిన కార్యములు మంచి విజయాన్ని కలిగించును. సంతాన లేమి దంపతుల సంతానం కోరిక నెరవేరును.స్పెక్యులేషన్ లాభం చేకూర్చును. గౌరవ ప్రాప్తి. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందున. ధనాదాయం బాగుండును.

**ఫిబ్రవరి 2011 :** ఈ మాసంలో ధన వ్యవయము అధికం. వ్యపార, వ్యవహారాదులలో వేగం తగ్గును. నూతన కార్యములు కొద్దిగా నెమ్మదించును. ధనాదాయంలో ఎదుగుదల సామాన్యం. వ్యక్తిగత విషయాలలో అసంతృప్తి. నూతన వ్యక్తితో నష్టం. పిత్రువర్గం వారితో సఖ్యత లోపించును.

**మార్చి 2011 :** ఈ మాసంలో దూర ప్రాంత లాభం ఆశించువారి కోరిక నెరవేరును. ఉద్యోగ, వ్యాపారాదులలో సామాన్య పరిస్థితి. ధనాదాయం సామాన్యం. ఈ మాసంలో కొద్దిపాటి సమస్యలు కలుగుసూచన.

సమస్త జ్యోతిష్య అవసరాలకు, ఆధ్యాత్మిక విషయాలకు, శుభముహూర్తాలకు సందర్శించండి

http://www.oursubhakaryam.com